https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 శనివారం సెప్టెంబర్ 30-2023 https://vijayamdaily.com





## నేడు ఖమ్మానికి




# తారకరామారావు

### నాలుగు నియోజవర్గాల్లో పర్యటించునున్న ముగ్గురు మంత్రులు

## రూ.1350 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



- మున్నేరుపై ఆర్సీసీ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి కేటీఆర్
- భద్రాచలంగోదావరి పై కరకట్ట విస్తరణ పనులకు శంకుస్థాపన
- సత్తుపల్లిలో ఆయిల్ ఫామ్ ప్యాక్టరీ ప్రారంభోత్సవం
- పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ
- ఖమ్మం నగరంలో పర్యటనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన మంత్రి





వివరాలు 2లో..

## దేశంలోనే తెలంగాణ

# నంబర్ వన్

- నేను ఖమ్మంలో పుట్టిన బిడ్డను
- మా నాన్న ఖమ్మం ప్రజలను వారసత్వంగా ఇచ్చారు
- నాకు ఉన్నంత నిబద్ధత, కమిట్మెంట్ వేరే వాళ్లకు ఉండదు
- 76ఏళ్లల్లో ఖమ్మంకు మంత్రి పదవి ఇచ్చింది ఒక కేసీఆర్ మాత్రమే
- వెలుగు జిలుగుల ఖమ్మంను చూస్తున్నాం వివరాలు 7లో..
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం నగరం 55వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణి సుధాకర్ అధ్వర్యంలో బైపాస్ రోడ్ చౌదరి స్ట్రీట్ నందు డివిజన్ వాసులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడారు. నేను ఖమ్మంలో పుట్టిన బిడ్డను..



## ఓట్ల కోసం కేసీఆర్‌ది

# దొంగ కపట నాటకం

- పదేళ్లలోఊసేలేని పనులు..పదిరోజుల్లో పూర్తి చేస్తరంటా..?
- తెలంగాణ సంపదను కెసిఆర్ దోచుకున్నారు,దాచుకున్నారు
- కేసీఆర్ నక్క వినయాలకు ప్రజలు మోసపోరు
- కాంగ్రెస్ పార్టీకి సీట్ల కంటే ప్రజలే ముఖ్యం వివరాలు 6లో..
- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు
- విలేకర్ల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



## భద్రాచలంలో కాంగ్రెస్‌కు భారీ షాక్

- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు
- మూకుమ్మిడిగా రాజీనామాలు..
- కేటీఆర్ సమక్షంలో చేరిన ప్రజాప్రతినిధులు
- ఉలిక్కిపడిన భద్రాచలం కాంగ్రెస్ 3లో..



(భద్రాచలం-విజయంన్యూస్)

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అని గొప్పలు చెబుతున్న నాయకులకు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు

# నేడు ఖమ్మంకు 'తారకరామారావు'

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సీఎం కేసీఆర్ తనయుడు కల్వకుంట్ల తారకరామారావు శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి కేటీఆర్‌తో పాటు రాష్ట్ర రోడ్లుఅండ్ భవనాల శాఖమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్లమెంటరీ పార్టీ నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో రూ.1350 కోట్ల నిధులతో నిర్మాణం చేస్తున్న అభివృద్ది పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు చేయనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాలుగు నియోజకవర్గంలో వీరందరు పర్యటించనున్నారు. ఖమ్మం, వైరా, భద్రాచలం, సత్తుపల్లి నియోజకవర్గాల్లో వారు పర్యటించనున్నారు. ఖమ్మం నగరానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకాలకు మంత్రులు శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 8గంటలకే పర్యటన ప్రారంభం కానుంది. 7గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో కొణిజర్ల మండలంకు బయలుదేరనున్నారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 3గంటలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలను ముగించుకుని, సత్తుపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు పాల్గొనున్నారు. రాబోయే ఎన్నికలను ఉద్దేశించి ప్రజలకు మరింత హామీలను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ పర్యటనను జయప్రదం చేసేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు.ఎస్.వారియర్, నగర మేయర్ పూనకొల్లు నీరజ, కమీషనర్ అదర్శ్ సురభిలు ప్రత్యకంగా చొరవ తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రులు పర్యటిస్తున్న ప్రాంతాల్లో అత్యంత వేగంగా రోడ్ల పనులు చేస్తున్నారు.



## మున్నేరుకు శాశ్వత పరిష్కారం..

ఖమ్మం నగరంలో ఉన్న మున్నేరుకు వరదలు వచ్చినప్పుడల్లా టెన్షన్ వాతావరణం కనిపిస్తుంటుంది.. వరదలు వచ్చాయంటే మున్నేరు ముంపు ప్రాంత ప్రజలు భయాందోళన చెందాల్సిందే.. వరద పెరుగుతుంటే గగ్గోలు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.. మరింత పెరిగితే ఇళ్లు, వాకిలి మొత్తం వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వస్తోంది.. తద్వారా అస్తినష్టం, ప్రాణనష్టం చూడాల్సి వస్తుంది..ఈ ఏడాది అత్యంత భారీగా 30 అడుగులకు పైగా వరదలు రావడంతో ముంపు ప్రాంతాలు మొత్తం నీటిమయం అయ్యాయి.. ఒక్క ప్రాణనష్టం జరిగింది.. వందల సంఖ్యలో ప్రజలను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి రక్షించారు. ప్రతిసారి ముంపు ప్రాంత ప్రజలకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. ఆ పరిస్థితి నుంచి రక్షించిచేందుకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శాశ్వత పరిష్కార మార్గాలను ఆలోచించారు. మున్నేరుకు భద్రాచలం గోదావరికి కట్టినట్లుగా శాశ్వతంగా కరకట్ట నిర్మాణం చేస్తే బాగుంటుందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ద్రుష్టికి తీసుకెళ్లగా ఆయన అంగీకరించారు. రూ1000 కోట్లను విడుదల చేస్తూ క్యాబినెట్ మీటింగ్ లో ప్రకటించి, అమోదింపజేశారు. మున్నేరుకు ఇరువైపుల ఆర్సీసీ వాల్ నిర్మాణం చేసే విధంగా నిధులు మంజూరు చేయగా, ఈ వాల్ నిర్మాణానికి మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేయనున్నారు. దీంతో మున్నేరు ముంపు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకాలు చేస్తున్నారు. ప్రభుత్వానికి జైజైలు పలుకుతున్నారు.

## మున్నేరుపై తీగల వంతెనకు శంకుస్థాపన



మూడు రాష్ట్రాలకు అనుసంధానమైన రహదారి హైదరాబాద్ టూ అశ్వరరావుపేట వయా ఖమ్మం. ఈ రహదారిలో ఖమ్మం నగరానికి చేరుకునేందుకు మున్నేరు వంతెనను దాటి రావాల్సి ఉంటుంది. అయితే మున్నేరుపై వంతెన నిర్మాణం చేసి ఏళ్లు గడుస్తుండగా వంతెన ప్రమాదంలోకి వెళ్లింది.. ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ఆర్అండ్ బీ అధికారులు బైపాస్ లో వంతెనను నిర్మాణం చేశారు. అయితే ఖమ్మం నగరానికి భారీగా వాహనాల తాకిడికి పెరగడంతో మరో వంతెన అవసరమని భావించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కరీంనగర్, సిద్దిపేటలో నిర్మాణం చేసినట్లుగా తీగల వంతెనను నిర్మాణం చేయాలని భావించారు. ఈ మేరకు ప్రభుత్వం తీగల వంతెనను మంజూరు చేశారు. ఆ తీగల వంతెనకు మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపనలు చేయనున్నారు.

## ఖమ్మంలో అభివృద్దిపనులకు శంకుస్థాపన

ఖమ్మం నగరం సుందరీకరణ జరుగుతోంది.. ఇప్పటికే అనేక రహదారులను నిర్మాణం చేసి, లకారం, గోళ్లపాడు చానెల్ సుందరీకరణ చేసి ఖమ్మంప్రజలతో షెబాస్ అనిపించుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మరో అద్భుత పనులకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడు కనివిని ఎరుగని రీతిలో నిధులు మంజూరు చేయించిన మంత్రి పువ్వాడ, మరో రూ.1000 కోట్లను మంజూరు చేయించి అదుర్స్ అనిపించారు. దీంతో ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను నిర్మాణం చేయిస్తున్నారు. ఖమ్మం నగరంలో భారీగా నిధులు మంజూరు చేసిన పురపాలక మంత్రి కె.తారకరామారావు పలు అభివృద్ది పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఖమ్మం చరిత్రను అసెంబ్లీలో చూపించి ఖమ్మం గొప్పతనాన్ని చూపించిన ఏకైక ప్రాజెక్ట్ ఖమ్మంలోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్. ఈ మార్కెట్ ఫోటోలను మంత్రి కేటీఆర్ అసెంబ్లీలో చూపించి ఖమ్మం అభివద్దిని కొనియాడారు. అలాంటి వెజ్ అండ్ మార్కెట్ ను మంత్రి పువ్వాడ శనివారం ప్రారంభించనున్నారు.

## నెరవేరనున్న భద్రాద్రి ప్రజల చిరకాల కోరిక

ప్రతి ఏడాది భద్రాచలంలోని గోదావరి ఉగ్రరూపం మనమంతా చూస్తూనే ఉన్నాం. ప్రతి ఏడాది 60అడుగులకు పైగా వరద ప్రవాహం వస్తుండటంతో గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు భయాందోళన చెందుతున్న పరిస్థితి కనిపిస్తోంది. గతేడాది 70.35 అడుగులకుపైగా వరదా మహోగ్రరూపం చూపించగా, భద్రాచలంను వరద చుట్టుముట్టేసింది.. వాస్తవంగా భద్రాచలంలో నిర్మాణం చేసిన కరకట్ట భద్రాచలం కొట్టుకపోకుండా కాపాడిందనే చెప్పాలి. కానీ చుట్టుపక్కల ఉన్న ఏజెన్సీ గ్రామాలు పూర్తిగా నీటమునిగి కోట్ల రూపాయల అస్తి నష్టం జరిగింది.. గిరిజనులు జీవితాలు రోడ్డున పడ్డాయి. ప్రభుత్వాలు తాత్కాలిక ఉపశమనం మాత్రమే కల్పించారు. గతేడాది కూడా 60అడుగులకు పైగా వరదలు వచ్చాయి. లోతట్టు ప్రాంత ప్రజలందర్ని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి. అయితే గోదావరి పై ఉన్న కరకట్టను విస్తరించాలనే డిమాండ్ పెరిగింది. ప్రజలు ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్ ను, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను డిమాండ్ చేశారు. విస్తరణ చేయాలని సీఎం కేసీఆర్ కు వినతి చేయడంతో స్పందించిన సీఎం కేసీఆర్ గతేడాది రూ.1000 కోట్లను ప్రకటించారు. భద్రాచలంలో గోదావరి నదిపై కరకట్టను విస్తరించేందుకు నిధులు మంజూరు చేసినట్లు సీఎం ప్రకటించారు. అయితే ఆ నిధులు విడుదల చేయడంలో కొంత జాప్యం కావడంతో ఈ ఏడాది వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వం విమ్మర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు, యువకులు నెటిజన్లు ప్రశ్నలు సంధించారు. ఈ సమయంలో ఖమ్మంలో పర్యటించిన సీఎం కేసీఆర్ భద్రాచలంలో కరకట్టను విస్తరించడం ఖాయమన్నారు. దీంతో నెల వ్యవధిలోనే నిధులు విడుదల చేయగా, శనివారం మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ భద్రాచలంలోని అనకట్టు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.



## మంత్రుల పర్యటన ఇలా

ఉదయం 7.30గంటలకు సీఎం క్యాంప్ నుంచి బేగం పేటకు బై రోడ్డున మంత్రి కేటీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి వెళ్లనున్నారు

ఉదయం 7.45 గంటలకు బేగంపేట నుంచి హెలికాప్టర్ ద్వారా బయలుదేరనున్నారు

ఉదయం 8.30గంటలకు కొణిజర్ల మండలం, గుబ్బగుర్తిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిప్యాడ్‌లో ల్యాండ్ కానున్నారు... బై రోడ్డుగా గుబ్బగుర్తి చేరుకుని అక్కడ ఆయిల్ ఫామ్ ప్యాక్టరీ ప్రారంభించనున్నారు.

ఉదయం 9.00గంటలకు హెలికాప్టర్‌లో మమత జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు వచ్చి అక్కడ నుంచి బై రోడ్డుగా లకారం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ పార్క్ ను ప్రారంభించనున్నారు.

లకారం ట్యాంక్ బండ్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు

లకారంలో ఎన్ టిఆర్ పార్క్, అమృత్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కి శంకుస్థాపన

త్రీ టౌన్ పరిధిలోని గోళ్లపాడు ఛానల్ మీద ఏర్పాటు చేసిన పది పార్క్ లు అన్నింటిని కలిపి ప్రారంభోత్సవం

లకారం చెరువు వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఉదయం 10.45 గంటలకు మున్నేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ను తీగల బ్రిడ్జికి శంకుస్థాపన

ఉదయం 11.15గంటలకు విడిఓస్ కాలనీలో వెజ్ అండ్ నాన్ వేజ్ మార్కెట్ ప్రారంభోత్సవం

ఉదయం 11.30ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఖమ్మం ప్రగతి నివేదిన సభ

ఖమ్మం,కార్పొరేషన్ పరిధిలో చేసిన పట్టణ ప్రగతి డాక్యుమెంటరీ ప్రదర్శన

మధ్యాహ్నం 12.30గంటలకు భద్రాచలంలో గోదావరి కరకట్టకు 38కోట్లతో నిధులు మంజూరు కూనవరం రోడ్డులో శంకుస్థాపన

మధ్యాహ్నం 1.30గంటలకు అంబేద్కర్ సెంటర్‌లో సెంట్రల్ లైటింగ్ మీడియా సమావేశం..లంచ్ బ్రేక్

మధ్యాహ్నం 2.00గంటలకు హెలికాప్టర్ లో సత్తుపల్లికి

మధ్యాహ్నం 2బీ30 ని కి సత్తుపల్లిలో బహిరంగ సభ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

మధ్యాహ్నం 3.00గంటలకు సత్తుపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన

మధ్యాహ్నం 3.45 గంటలకు సత్తుపల్లిలో బహిరంగ సభ

సాయంత్రం 4.45 గంటలకు హెలికాప్టర్ లో బేగంపేటకు బయలు దేరనున్న మంత్రి కేటీఆర్

# మాయ మాటలు చెప్పే దొంగల్ని నమ్మొద్దు

- బీఆర్ఎస్ ప్రజల పార్టీ.. తిరిగి అధికారంలోకి వచ్చేది మేమే
- జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ కీలక భూమిక పోషించనున్నరు
- కేసీఆర్,కవితల కృషి వల్లే మహిళా బిల్లుకు ఆమోదం లభించింది
- గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఎంపీ రవిచంద్ర
- వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్ చేరిక



(ఇల్లందు-విజయంన్యూస్)

ఎన్నికల సమయంలో డబ్బు సంచులతో వచ్చే దొంగలు చెప్పే మాయ మాటలు నమ్మొద్దని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రజలకు హితవు పలికారు.ప్రజల కష్టనష్టాల గురించి ఎన్నడూ కూడా ఆలోచించని,పట్టించుకోని నాయకులు తమ రంగులు మార్చి వస్తున్నారని, అటువంటి వారి మాటలు విని మోసపోవద్దన్నారు.ఇతర పార్టీల మాదిరిగా బీఆర్ఎస్ మాటలు చెప్పమని,హామీలు ఇవ్వమని, మేనిఫెస్టోలో పెట్టినవి,పెట్టని వాటిని కూడా అమలు చేసి చేతల్లో చూపుతమన్నారు.బీఆర్ఎస్ ప్రజల పార్టీ అని,తమ పార్టీ నాయకులు ప్రతినిత్యం ప్రజల మధ్యనే ఉంటరని, తిరిగి అధికారంలోకి వచ్చేది కూడా తామేనన్నారు.మహానేత, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అసెంబ్లీ ఎన్నికల అనంతరం జాతీయ రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తారని, తెలంగాణను మరింత అభివృద్ధి చేస్తారని ఎంపీ రవిచంద్ర వివరించారు.బీఆర్ఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇంఛార్జి అయిన ఎంపీ వద్దిరాజు గార్ల మండల కేంద్రం శుక్రవారం జరిగిన సభలో గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవితల కృషి వల్లే మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించిందని, తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లలోనే ఇందుకు కోసం అసెంబ్లీ తీర్మానం చేయడాన్ని గుర్తు చేశారు.అలాగే, జంతర్ మంతర్ వద్ద కవిత ఆందోళన చేసి 18పార్టీల మద్దతు కూడగట్టారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ఆర్టీసీ కార్మికులు, వీఆర్ఏ, వీఆర్వోల సమస్యలను కేసీఆర్ పరిష్కరించి వారికి న్యాయం చేశారని, ఆత్మగౌరవాన్ని మరింత పెంచారని చెప్పారు.ఇల్లందుకు త్వరలో వంద పడకల ఆస్పత్రి రానున్నదని, రాంపురం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరవుతాయని ఆయన వెల్లడించారు.నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేసిన, చేస్తున్న హరిప్రియను మనమందరం కలిసి భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దామన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సమక్షంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఐఎంఎల్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు, గులాబీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు.ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే హరిప్రియలను బీఆర్ఎస్ శ్రేణులు భారీ గజమాల వేసి,శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట మున్నూరుకాపు ప్రముఖులు పారా నాగేశ్వరరావు,ఆకుల గాంధీ, శీలంశెట్టి వీరభద్రం, ఆకుతోట ఆదినారాయణ,వేం రాంచంద్రారెడ్డి తదితరులున్నారు.



# 1న శాంతినగర్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం

**భారీ సంఖ్యలో హాజరుకానున్న పూర్వ విద్యార్థులు**

**వివరాలను వెల్లడించిన కర్నాటి కృష్ణ**



**ఖమ్మం సెప్టెంబర్ 29(విజయంన్యూస్):**

అక్టోబర్ 1వ తేదీన గవర్నమెంట్ శాంతినగర్ హైస్కూల్ ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహా సమ్మేళనం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులు కర్నాటి కృష్ణ, అధ్యక్షులు భోగా గిరి, ప్రధాన కార్యదర్శి ఎం ఏ తౌపిక్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1975 నుండి 1985 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభమయ్యే మహా సమ్మేళనం పార్క్ కన్వెన్షన్స్ ఆల్ (గొరిల్లా పార్క్)లో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ మహా సమ్మేళనానికి 40 సంవత్సరాల క్రితం చదువుకున్న దాదాపు 1000 మంది విద్యార్థులు ఒకే చోటికి చేరి వారి అనుభవాలను పంచుకుంటారని, ఈ మహా సమ్మేళనానికి పూర్వ విద్యార్థులైనా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధులతోపాటు అనేకమంది ప్రజాప్రతినిధులు వివిధ హోదాలలో ఉన్న పూర్వ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమ్మేళనంలో తమకు విద్య నేర్పి తమ భవిష్యత్తును నిర్దేశించిన గురువులకు కృతజ్ఞతా సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సలహాదారులు.ఏఎస్ఆర్ కాలేజీ మాజీ చైర్మన్ బానోతు బస్కి నాయక్,21వ. డివిజన్ కార్పొరేటర్ మాగ్బుల్, మాజీ కౌన్సిలర్ పిల్లి విజయపాల్, లాయరు పంజాబ్ లక్ష్మీనారాయణ, ఉమ్మినేని రాంబాబు, జయరాజ్, అబ్దుల్ ఖాలీక్, భవాని, పిల్లలమర్రి శ్రీనివాస్, శ్రీగాధ శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, గౌస్ బాయ్, విలేఖరి సివిఆర్ శ్రీనివాస్, ఎన్టీవీ స్టాఫ్ రిపోర్టర్ భూపాల్, విలేకరి జనార్ధనాచారి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో కాంగ్రెస్‌కు భారీ షాక్

(మొదటిపేజీ తరువాయి..)

ఒకరి తరువాత ఒకరు షాక్ ఇస్తున్నారు.. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న భద్రాచలం నుంచి కాంగ్రెస్‌కు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు మూకుమ్మడి రాజీనామాలు చేశారు.. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు రాజీనామాలు చేసి బీఆర్ఎస్ గూటికి పయనమైయ్యారు. కాగా రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో భద్రాచలంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ లో ఒక్కసారి అలజడి మొదలైంది.. ఒక వైపు కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ బీఆర్ఎస్ అంటూ ముందుకు వెళ్తుండగా, బీఆర్ఎస్ పార్టీ ఆపరేషన్ కాంగ్రెస్ అంటూ గ్రౌండ్ లెవల్ పై ద్రుష్టి పెట్టింది. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులపై గురి పెట్టిన బీఆర్ఎస్ పార్టీ భారీగా చేరికలకు ప్లాన్ చేస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గానికి చెందిన పదుల సంఖ్యలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు తాండ్ర వెంకటరమణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్ళపల్లి రమేష్ గౌడ్, బోలిసెట్టి రంగారావు, మండల కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు తాండ్ర నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్స్ పార్టీ నాయకులు రేపాక పూర్ణ చంద్రరావు, బండారు సుధాకర్, బీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు గండీబెల్లి హనుమంతరావు, చర్ల ఎంపీపీ కోదండ రామయ్య, వాజేడు ఎంపీపీ శ్యామలసీత, వాజేడు జెడ్పీటీసీ పుష్పలత, సర్పంచ్ సుబ్బారావు పేట వర్షా చిన్నారావ్, సర్పంచ్ కొత్తపల్లి గుండి వేకటేశ్వర్లు, కొత్తపల్లి ఎంపీటీసీ పూసం ధర్మరాజు, నడికుడి ఎంపీటీసీ సోడి తిరుపతి రావు, ప్రగల్లపల్లి ఎంపీటీసీ మడకం రామారావు, వట్టిగుదెం సర్పంచ్ సరియం సీతారాములు, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి తెల్లం నరేష్, ఎస్టీసెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఉబ్బా వేణు, అంజు పాక సర్పంచ్ మడకం నాగేంద్ర బాబు, కారం మల్లేష్ తోటా రమేష్, కల్లూరి ఆదినారాయణ, కొమరం గణేష్, తదితర భద్రాచలం డివిజన్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తెల్లం వెంకట్రావ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా, ఈ మేరకు హైదరాబాద్ లోని మంత్రి కేటీఆర్ నివాసంలో నూతనంగా పార్టీలోకి వస్తున్న వారందరికి కండువలు కప్పిన మంత్రి కేటీఆర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో వరదలకు భయపడుతున్న ప్రజలందరికి శాశ్వత పరిష్కారంగా కరకట్టను విస్తరిస్తున్నమని, రాబోయే రోజుల్లో ఇలాంటి పరిస్థితి ఉండబోదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతామదుసూదన్, ఎంపీ కవిత హాజరైయ్యారు.



# ఖమ్మంలో పోస్టర్ వార్..

**ఖమ్మంలో కాంగ్రెస్ నగరాధ్యక్షుడు పేరుతో పోస్టర్లు**

**పోస్టర్లను చించేసిన గుర్తు తెలియని వ్యక్తులు.**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మంలో పోస్టర్ల వార్ నడుస్తోంది.. కాంగ్రెస్ పార్టీ ప్రచార పోస్టర్లను ఖమ్మం నగరంలో అంటించగా వాటిని చికటి పడగానే గుర్తు తెలియని వ్యక్తులు చించేశారు. అందుకు గాను పోస్టర్ల చింపివేతపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దమైయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే నేడు ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాలో, ఖమ్మం నగరంలో పర్యటిస్తున్నారు. రాష్ట్ర ఐటీశాఖ, పురపాలక శాఖ మంత్రి కె.టీ.రామారావు, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లు ఖమ్మం జిల్లాలో, ఖమ్మం నగరంలో పర్యటిస్తున్నారు. వారి రాక కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఇది ఒక వైపు జరుగుతుంటే.. మరో వైపు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాల గురించి ఖమ్మం నగరంలో పోస్టర్లను అంటించారు. ఖమ్మం నగరంలోని ఆయా ప్రాంతాల్లో పోస్టర్లను అతికించగా పలు ప్రాంతాల్లో పోస్టర్లను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చించేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రచార పత్రాలు ఖమ్మం జిల్లా మొత్తం అతికించి, భారీగా కౌటట్లు పెట్టుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు కేవలం పోస్టర్లను అతికించుకుంటే చింపడం ఎంత వరకు సమంజసమని పీసీసీ సభ్యులు, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎండి.జావిద్ ప్రశ్నించారు. పోస్టర్లను చించేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని, ఈ అంశంపై కచ్చితంగా నినదిస్తామని అన్నారు.

# పొలాలకు డొంక రోడ్లు వేసా

- ఇంటింటికీ త్రాగునీరు అందించా
- ప్రతి గ్రామంలో ప్రజలకు కావాల్సిన పనులు చేసి చూపించా
- అభివృద్ధి ఎవరు చేశారో చూసి ఓట్లేయ్యండి
- చింతగుర్తి నుంచి సూర్యతండాకు రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం నుండి సూర్య తండా వెళ్లే రహదారిపై రూ.2.95 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా నిర్మించనున్న పల్లె దవాఖాన ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక్క చింత గుర్తి గ్రామంకే రూ.3.50 కోట్ల రూపాయలు మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామం లో వెలుగులు ఉండాలనే ఆకాంక్ష తో మండలం మొత్తం 40 హై మాస్ట్ లైట్స్ ను ఎర్పాటు చేశామన్నారు. గ్రామంలో రూ.25 లక్షలతో హెల్త్ సెంటర్ ను మంజూరు చేయడం జరిగిందని, నేడు ప్రారంభించినంక ఇక వైద్య కోసం ఎవ్వరు ఖమ్మం వరకు వెళ్లాల్సిన పని లేదన్నారు. ఖమ్మం కు మళ్ళీ పాత ఇనుప సరుకు వస్తుందని, దాని ఎలా ఇంటికి పంపాలో మనకు తెలుసునని దాన్ని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. .పొలాలకు డొంక రోడ్లు వేసా, మండలం కు అనుసంధానం చేస్తూ బ్లాక్ టాప్ రోడ్లు వేశా, గ్రామంలో అనేక వేడుకల్లో సీసీ రోడ్లు వేశా.. ఇంటింటికీ త్రాగునీరు అందించానని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు కావాల్సిన ప్రతి ఒక్క పని చేసి చూపించినం. ఇంకా చాలా చేస్తామన్నారు. త్వరలో ఎన్నికలు రానున్నాయని ఎవరెన్ని ప్రలోభాలు పెట్టిన లొంగకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని గ్రామాలలోని వివిధ పార్టీల నాయకులు ఒక్క సారి అభివృద్ధి చూడండి.. అభివృద్ధి ఎవరు చేశారో చూసి మీ జెండాలు కొన్ని రోజులు పక్కన పెట్టండి.. రాజకీయాలకు అతీతంగా మీ కోసం పని చేసిన నన్ను గెలిపించండి అని కోరారు. ఇప్పుడు మన గ్రామంలో జరిగిన అభివృద్ధి కేవలం శాంపిల్ మాత్రమే.. మళ్ళీ మన ప్రభుత్వం వచ్చాక ఇంతకు నాలుగింతల అభివృద్ధిని మీకు చేసి చూపిస్తా అని చెప్పారు. ఇది మన ప్రభుత్వం.. వచ్చేది కూడా మన ప్రభుత్వమే.. ఇందులో ఎలాంటి సందేహం లేదు.. కావాల్సింది మెజారిటీ అని స్పష్టం చేశారు. సర్పంచ్ మెంటేం రామారావు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, జెడ్పీటీసీ ప్రియాంక, ఎంపిపి గౌరీ, వైస్ ఎంపిపి గుత్తా రవి, మద్దినేని వెంకట రమణ, సర్పంచ్ లు మాదంశెట్టి హరి ప్రసాద్, ప్రదీప్, వీరు నాయక్, మందడపు సుధాకర్, కుర్రా భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.





## ఆటో యూనియన్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్

(వైరా-విజయం న్యూస్)

వైరా మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం వైరా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ ఘన స్వాగతం పలికారు వైరా రింగ్ రోడ్డు నుంచి కమ్మవారి కళ్యాణ మండపం వరకు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు అనంతరం కమ్మవారి కళ్యాణ మండపం వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభా ప్రాంగణం నందు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తనదైన శైలిలో కృషి చేస్తున్నారని అని వర్గాలకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు చేరేలా కృషి చేస్తున్నారని రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తున్నారని ఇతర రాష్ట్రాలు తెలంగాణ పథకాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా చంద్రశేఖర రావు గారిని చేయాలని బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి నడిపించాలని కోరారు అనంతరం ఆటో యూనియన్ నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ములపాటి సీతారాములు డాక్టర్ కోటయ్య మండల నాయకులు కొత్త వెంకటేశ్వర్లు మదినేని ప్రసాద్ కామినేని శ్రీనివాసరావు వనమా వెంకటేశ్వర్లు వనమా చిన్ని పెరుగు ప్రసాద్ ఎదునూరు శ్రీనివాస్ డాక్టర్ కోటయ్య మేడూరి రామారావు దొంతబోయిన వెంకటేశ్వర్లు శ్రీనివాసరెడ్డి వీరబాబు గోపి రాజారావు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు సీఎంల సాక్షిగా

# జర్నలిస్టులను వంచన

- ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ ఎప్పుడు
- కేటీఆర్ ఏ మొఖం పెట్టుకొని జిల్లాకు వస్తున్నావ్
- కాంగ్రెస్‌పై విష ప్రచారం చేస్తే సహించేది లేదు
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

నలుగురు సీఎంల సాక్షిగా బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో జర్నలిస్టులను ముఖ్యమంత్రి కేసిఆర్ వచించాడాని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ కష్ట నష్టాలను అనుభవిస్తున్న మీడియా మిత్రులకు ఇస్తానన్న ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ధ్వజమెత్తారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..జిల్లాకు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.పది ఏండ్లుగా రాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే



ఉందని అప్పులు మాత్రం విపరీతంగా పెరిగాయని ఆరోపించారు.మోస పూరిత ప్రకటనలతో రెండు పర్యాయాలు అధికారానెక్కి ప్రజలను మోసం చేసిన కెటిఆర్ మళ్ళీ మోస పూరిత హామీలతో జిల్లాకు రావడం సిగ్గు చేటని విమర్శించారు.నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ....జిల్లాలో ఎంత మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేశారో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. నగరంలో ప్రముఖుల విగ్రహాల తొలగింపు పై కెటిఆర్ సమాధానం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలకు సంబంధించిన పోస్టర్లను తొలగిస్తున్నారని, బిజెపి,బీఆర్ఎస్లు కలిసి ప్రతిపక్షాలను అణగ దొక్కే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు .అనంతరం కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లాకవత్ సైదులు నాయక్, మిక్కిలినేని మంజుల మాట్లాడుతూ..ఒక్క మమత రోడ్, ఇల్లందు క్రాస్ రోడ్ కు వీధి దీపాలు, రంగు రంగు రంగుల వాల్ పెయింట్స్ తో నగరం అభివృద్ధి చెందదని నగరం లో అన్ని డివిజన్ లు అభివృద్ధి చెందితే అదే నిజమైన అభవృద్ధి అని అన్నారు. జిల్లాకు వచ్చే కెటిఆర్ అభివృద్ధి పై చర్చ కు రావాలని డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, పల్లెబోయిన భారతి చంద్రం, జిల్లా మైనారిటీ, సెల్, కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మోక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు లు పాల్గొన్నారు.


## ఖమ్మం ఏసీపీ పరిధిలోకి రఘునాథపాలం పోలీస్ స్టేషన్

### ఉత్తర్వులు జారీ చేసిన పోలీస్ శాఖ

### హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు.. కేసీఅర్‌కి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పువ్వాడ

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను ఏసీపీ రూరల్ పరిధి నుంచి ఖమ్మం టౌన్ ఏసీపీ పరిధిలోనికి మార్పు చేస్తూ తెలంగాణ పోలీస్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రజల భద్రత, పరిపాలనా సౌలభ్యం, ఇతర సేవల దృష్ట్యా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ విషయమై


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

HOME (LEGAL) DEPARTMENT

ORDER:-

NOTIFICATION

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

DR. JITENDER
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

//FORWARDED :: BY ORDER//
SECTION OFFICER

ముఖ్యమంత్రి కేసీఅర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి కేసీఅర్ రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను ఖమ్మం ఏసీపీ పరిధిలోకి తీసుకురావడం పట్ల మంత్రి పువ్వాడ కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. తన విజ్ఞప్తి మన్నించి రూరల్ ఏసీపీ పరిది నుండి ఖమ్మం ఏసీపీ పరిధిలోకి మార్పు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఅర్‌కి, హెూం శాఖ మంత్రి మహమూద్ అలీకి, మంత్రి కేటిఆర్‌కి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధిలో మాకు మేమే చాటి

**ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి రూ.1350 కోట్ల నిధులు మంజూరు**

**అభివృద్ధి పనుల శంకుస్థాపనకు మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి పర్యటన**

**మంత్రి కేటీఆర్ పర్యటనను జయప్రదం చేయండి**

**విలేకర్ల సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పథంలో దూసుకపోతుందని, అభివృద్ధిలో మాకు మేమే చాటి అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఖమ్మం మంత్రి క్యాంఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎనలేని అభివృద్ధి సాధించిందన్నారు. గత 60ఏళ్లలోఆనాటి పాలకులు చేసిందేమి లేదని, గడిచిన 10ఏళ్లలో ఎవరు చేయలేని విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసి చూపించామన్నారు. ఇప్పటికే వేలాధి కోట్ల రూపాయలను మంజూరు చేయగా, ఆ పనులకు సీఎం కేసీఆర్, మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారని అన్నారు. మరోసారి రాష్ట్ర ఐటీ, పురపాలక మంత్రి కె.తారాకరామారావు, రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో ఖమ్మం, వైరా, భద్రాచలం, సత్తుపల్లి లో మంత్రులు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి ఉదయం 8గంటలకు హెలికాప్టర్ లో నేరుగా గుబ్బగుర్తి కి మంత్రులు చేరుకుంటారని, గుబ్బగుర్తిలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఖమ్మంలో 1350కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. లకారంలో ఎన్ టీఆర్ పార్క్, అమృత్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కి శంకుస్థాపన చేస్తారని, శ్రీ టౌన్ పరిధిలోని గోళ్లపాడు ఛానల్ మీద ఏర్పాటు చేసిన పది పార్క్ లు అన్నింటిని కలిపి ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. లకారం చెరువు వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మున్నేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ను తీగల బ్రిడ్జికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. విడిఓస్ కాలనీ లో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభోత్సవం చేస్తారని, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఖమ్మం ప్రగతి నివేదిక సభ ఉంటుందని, ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం,కార్పొరేషన్ పరిధిలో చేసిన పట్టణ ప్రగతి డాక్యుమెంటరీ ప్రదర్శనను తిలకిస్తారని తెలిపారు. అనంతరం భద్రాచలంకు హెలికాప్టర్ లో బయలుదేరి, గోదావరి కరకట్టకు 38కోట్లతో నిధులు మంజూరు కూనవరం రోడ్డు లో శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అంబేద్కర్ సెంటర్ లో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన అంతనరం అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 2.30గంటలకు సత్తుపల్లి నియోజకవర్గంలో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం బహిరంగసభ ఉంటుందన్నారు. అక్కడ నుంచి సాయంత్రం 4.45గంటలకు హెలికాప్టర్ లో తిరిగి హైదరాబాద్ వెళ్తారని తెలిపారు. ప్రతి సంవత్సరం కేటీఆర్ వందల కోట్లు నిధులు తీసుకుని వచ్చారు,వస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కి నిధులు ఇచ్చారు... అందదండలు ఇచ్చారని, అందుకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో అభివృద్ధి సాధ్యమైందా.! ఆలోచన చేయాలని ప్రజలను వేడుకున్నారు. అసెంబ్లీ వేదికగా ఖమ్మం అభివృద్ధి ని అభినందించారు... ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు వచ్చి అభివృద్ధి ని చూసి వెళ్లారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ ఖమ్మం అభివృద్ధి పై చాలా ప్రకటనలు చేశారు,ఇతర జిల్లాల ప్రజా ప్రతినిధులకు కూడా తెలిపారు చూసి రండి అని.. అది ఖమ్మం జిల్లా చరిత్రను తిరగరాసిందన్నారు. అంతటి అభివద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాని ప్రజలు ఆశీర్వదించాలని, నేడు జరిగే మంత్రుల పర్యటకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి

- **పేదల కల సాకారం చేసే ఆపద్బాంధవుడు**
- **అర్హులైన లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)




సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, పేదల కల సాకారం చేసే ఆపద్బాంధవుడని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలోని 58 జీవో నెం.58, 59 పట్టాలు, మరియు 4, 5, 6, 7, 8, 9, 10, 14, 16, 22, 26, 31, 32, 36, 37, 39, 40, 41, 50, 58వ డివిజన్ లబ్దిదారులకు గృహలక్ష్మీ పథకం కింద మంజూరైన మంజూరు పత్రాలను మంత్రి పువ్వాడ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల నాటి పేదల కలలను జీవో 58, 59ల ద్వారా సీఎం కేసీఆర్ సాకారం చేశారని, పేదలకు స్థలాలు క్రమబద్దీకరణ చేయడం గొప్ప విషయ మని చెప్పారు. పేదలకు పట్టాలు ఇవ్వడంతో వారిలో ధైర్యం పెరిగిందన్నారు. దీంతో పాటు సొంత జాగా ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకంతో పేద, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారు చెప్పారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణ చేసుకుని ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ఆ స్థలం వారికే చెందే విధంగా ప్రభు త్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. జీవో నెం.58 ద్వారా ప్రజల నుండి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటు న్న వారికి పట్టాలు అందజేశామని, జీవో.నెం.59 లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్ణయించిన నామ మాత్రపు ఫీజును తీసుకుని వారి పట్టాలు అందిస్తు న్నామన్నారు. పేదల కోసం ఇలాంటి మహ త్తర కార్యక్రమం చేప ట్టిన ప్రభుత్వంకు మీర ంతా రుణపడి ఉండా లన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంను కాపా డుకుని అత్యధిక మెజారిటీతో గెలిపించుకో వాలని కోరారు. కార్యక్రమంలో మయర్ పునుకొల్లు నీరజ, డెప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, జిల్లా కలెక్టర్ వీ.పి. గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, డెప్యూటీ మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి, ఆర్డీవో గణేశ్, తహసిల్దార్ స్వామి, కార్పొరేటర్లు, అధికారులు ఉన్నారు.



## క్రీడల్లో ప్రతిభ కనబరచాలి

ఏన్కూరు, సెప్టెంబర్ 29(విజయం న్యూస్):

క్రీడల్లో విద్యార్థులు మంచి ప్రతిభను కనబరచాలని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయబాయి అన్నారు. ఏన్కూరులోని హైస్కూల్ లో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడలకు ఆమె హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆటల వల్ల ఉపయోగాలను వివరించారు. క్రీడలు శరీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఎంతోమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సాధించి దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కేటీఆర్ పర్యటన ఏర్పాటులను పరిశీలించిన వైరా మాజీ శాసనసభ్యులు భానోత్ మదన్ లాల్

(వైరా-విజయం న్యూస్)

నేడు కొనిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో గోద్రెజ్ ఆగ్రోవేట్ పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమానికి ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు వచ్చి శంకుస్థాపన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి వివిధ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసే కేటీఆర్ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలు సలహా సూచనలు ఇచ్చిన వైరా మాజీ శాసనసభ్యులు భానోత్ మదన్ లాల్

## ఏన్కూరులో జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం

**- కబడ్డీ ఆడిన ఎమ్మెల్యే**

ఏన్కూరు, సెప్టెంబర్ 29(విజయం న్యూస్):

ఏన్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జోనల్ స్థాయి క్రీడా పోటీలను వైరా ఎమ్మెల్యే రాముల నాయక్ ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన అనంతరం మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎమ్మెల్యే రాములు నాయక్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. బాలికలకు కబడ్డీ, ఖో- ఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాముల నాయక్ కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, సమైక్యతకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, రైతుబంధు కన్వీనర్ మేడ ధర్మారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ లాలూ



నాయక్, దేవాలయ పునరుద్దణ కమిటీ చైర్మన్ చందులాల్ నాయక్, ఉప సర్పంచులు గుగ్గ వెంకటేశ్వరరావు, మజీద్ ఖాన్, ఎంఈఓ జయరాజు, గిరిబాబు, అంజన్ కుమార్ యాదవ్, శ్రీను, బాజీ, ఏన్కూరు, తల్లాడ, వైరా పీఈటీలు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం కేసీఆర్‌ది

# దొంగ కపట నాటకం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

పదేళ్లలో పరిపాలన చేసిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏనాడు ప్రజల సమస్యలను పట్టించుకోలేదని, పది రోజుల్లోనే ప్రభుత్వ పథకాలన్నింటిని అమలు చేస్తున్నట్లుగా మాయమాటలు చెబుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజల ఓట్లను కొల్లగొట్టేందుకు సీఎం కేసీఆర్, మంత్రి వర్గం కపట నాటకాలు అడుతున్నారని సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క విమ్మర్శించారు. ఖమ్మం జిల్లా, మధిర క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయని పనులు పది రోజుల్లో చేస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ఎన్నికలు జరగడానికి నెలరోజుల సమయం లేదు సీఎం ప్రకటించిన హామీలు ఎలా అమలు చేస్తారాని ప్రశ్నించారు. నక్క వినయాలతో మాయమాటలు చేసి ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కేసీఆర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రజలకు చిత్తశుద్ధితో పని చేసే సీఎం కావాలా? ఫామ్ హౌస్ లో పడుకునే సీఎం కావాలో? ప్రజలే ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు. పది సంవత్సరాలుగా ఫామ్ హౌస్ లో పడుకొని రాష్ట్ర సంపదను దోచుకు తిన్న సీఎం కేసీఆర్, సమయపాలన పాటించడం సీఎం కేసీఆర్ కు తెలుసా? అని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు సీఎం క్యాంప్ ఆఫీసులో నేరుగా ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకునేవారని, మధ్యాహ్నం మూడు గంటల నుంచి 4 గంటల వరకు అన్ని రాజకీయ పక్షాల ఎమ్మెల్యేలను కలిసి వారి సమస్యలు వినేవారని అన్నారు. ఇందులో ఒకటైన కెసిఆర్ చేస్తున్నారా..? అని ప్రశ్నించారు. ఆరు నెలలకు ఒకసారి అసెంబ్లీ పెట్టాలన్న నిబంధన ఉన్నందున అసెంబ్లీ తూ.తూ మంత్రంగా మూడు రోజులు నడుపుతున్నారని ఆరోపించారు.



సమస్యల కన్నా వాళ్ల గొప్పలు చెప్పుకోవడానికే అసెంబ్లీ నడుపుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ సీఎంల గురించి కెసిఆర్ విమర్శలు చేయడం హాస్యస్పదంగా ఉందాని..? కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎవరు సీఎం అయితే ఏంటి? అని ప్రశ్నించారు. ప్రజలకు కావలసిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, పేదలకు ఇండ్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు అవుతాయా? లేదా అన్నదే ముఖ్యం. సీఎం ఎవరైతే ఏంటనీ..? భట్టి సూటిగా ప్రశ్నించారు. కెసిఆర్ అనవసరంగా సీఎం గోల ఎత్తుకున్నారని, అందులో పెయిలూర్ అవుతున్నారని దుయ్యబట్టారు. ఉదాహరణకు ఒక రాష్ట్రంలో తార్ ఎడారి ఉంది, దానితో తెలంగాణను పోల్చితే ఎట్లా? ఒక్కో రాష్ట్రానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుందన్నారు. కృష్ణా గోదావరి నదులు ఉండి దక్కన్ పీఠభూమి కలిగిన తెలంగాణకు వనరులు ఉన్నాయన్నారు. మిగతా రాష్ట్రాలతో పోల్చితే అద్భుతమైన క్యాపిటల్ సిటీ నిర్మాణం జరిగి హైదరాబాద్ కు ఆదాయం ఉందన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నెలకొల్పడం ద్వారా వచ్చే ఆదాయం, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, హైదరాబాద్ చుట్టూ రింగ్రోడ్, సాఫ్ట్వేర్ అభివృద్ధి తదితర వనరులు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఉందన్నారు. ఇక్కడి వనరులు, సంపద ఇక్కడి ప్రజల అవసరాలకు అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ లోతైన ఆలోచన చేసి గ్యారెంటీ హామీలు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. అభివృద్ధి పేరిట అప్పులు తెచ్చిన కెసిఆర్ దోచుకున్నారు. దాచుకున్నారని ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరిట 50వేల కోట్ల అప్పు తెచ్చి కమిషన్లు దండుకున్నారాని, సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులను ఎలా అమలు చేస్తారని సీఎం కేసీఆర్ అవివేకంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దోపిడి, కమిషన్లు లేకుండా ప్రతి పైసా ప్రజల కోసం ఖర్చు పెడితే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలుకు నిధుల సమస్య కారణమే కాదని స్పష్టం చేశారు. రాష్ట్ర రాబడి, ప్రజల అవసరాల కోసం బడ్జెట్ పై లోతుగా ఆలోచన చేసిన తర్వాతే ఆరు గ్యారెంటీ స్కీములు కాంగ్రెస్ ప్రకటించిందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్ హరీష్ రావులకు కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీ హామీల ద్వారా రాష్ట్ర ప్రజలు బాగుపడటం సమానంగా బతకడం ఇష్టం లేదని, కాబట్టే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన అపారమైన అనుభవం, బడ్జెట్ పై అవగాహన, ఆలోచన, మేథో సంపత్తి కలిగిన కాంగ్రెస్ నాయకత్వానికి తెలంగాణలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలు అమలు చేయడానికి అవసరమైన ప్రణాళికలు తెలుసు. ఒకటికి రెండుసార్లు ఆలోచన చేసి, లోతుగా అధ్యయనం చేసిన తర్వాతనే గ్యారెంటీ కార్డులు ప్రకటన చేసామని తెలిపారు. బిఆర్ఎస్ పాలకులు ఇంటికో ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, కేజీ టు పీజీ, లక్ష ఎకరాలకు సాగునీరు, మూడెకరాల భూమి ఇస్తానని ఇవ్వకుండా మోసం చేశారు. మీలాగా మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి తెలియదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఆధ్వర్యంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు హామీలను కచ్చితంగా అమలు చేస్తామని హామినిచ్చారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తామని, రూ.500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తాం. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఏడాదికి ఎకరానికి 15వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని, మద్దతు ధరపై అదనంగా క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తామని హామినిచ్చారు. ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు సాయం చేస్తామని, మీలాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మాత్రం ప్రజలను మోసం చేయమని పేర్కొన్నారు. అద్భుతమైన సమాజ నిర్మాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ లోతైన ఆలోచన చేసి విద్యార్థులకు 5 లక్షల రూపాయల వరకు గ్యారెంటీ ఇస్తున్నామని, ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వరని తప్పుడు ప్రచారం చేయడం సరికాదు. యువ వికాసంతో పాటు ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామన్నారు. ప్రపంచీకరణ యుగంలో ప్రపంచంతో పోటీపడే విధంగా 15 ఎకరాలకు తగ్గకుండా ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులు బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. చేయూత పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి నెలకు 4000 రూపాయల పింఛన్ ఇస్తామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు సౌకర్యం కల్పిస్తామని, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వచ్చి ఇచ్చేటువంటి గ్యారెంటీ కార్డులను ప్రతి ఒక్కరూ ఈ కార్డును జాగ్రత్తగా మూడు నెలలు దాచుకోండాని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మీకు ఇచ్చిన గ్యారెంటీ కార్డు తీసుకొచ్చి చూపిస్తే వాటిని కచ్చితంగా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల ప్రకటన నోటిఫికేషన్ తర్వాత జరిగే ప్రక్రియ కానీ ఈసారి కాంగ్రెస్ పార్టీ ముందుగానే అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తున్నదన్నారు. అభ్యర్థుల ఎంపిక అనేది పార్టీపరంగా నిర్ణయం ఉంటుంది వ్యక్తిగత నిర్ణయాలు కాంగ్రెస్లో ఉండవన్నారు. గెలుపు గుర్రాలు పార్టీ పట్ల నిబద్ధత సిన్సియారిటీ సీనియారిటీ తదితర అంశాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ, స్క్రీనింగ్ కమిటీ, సెంట్రల్ ఎలక్షన్ కమిటీలో నిర్ణయం తీసుకున్న తర్వాతే అధిష్టానం అభ్యర్థుల ప్రకటన చేస్తుంది. ఇప్పటివరకు ఎవరిని అధిష్టానం అభ్యర్థులుగా ప్రకటించలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి సీట్ల కంటే ప్రజలే ముఖ్యమని తెల్చి చెప్పారు. భావ సారూప్యత కలిగిన రాజకీయ పార్టీలతో కలిసి పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నదన్నారు. బీఎస్పి పార్టీతో పొత్తుల గురించి మాట్లాడగా ఆ పార్టీ అధినేత మాయావతి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత మాట్లాడతామని రాష్ట్ర నాయకత్వం చెప్పిందన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలకు పదింటిని కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. రాష్ట్రంలో 78 స్థానాల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసి అధికారంలోకి రాబోతున్నదన్నారు.

# దేశంలోనే తెలంగాణ నంబర్ వన్



(మొదటిపేజీ తరువాయి..)

ఇక్కడే మాన్ పోర్ట్ స్కూల్‌లో చదివిన, ఏఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్, ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ ఒక సంవత్సరం చదివిన. మా నాన్న ఖమ్మం ప్రజలను వారసత్వంగా ఇచ్చారు. అందుకే ఖమ్మం ప్రజలపై, ఇక్కడి అభివృద్ధిపై బాధ్యతగా ఉన్నానని అన్నారు. మా నాన్న హాయం నుండి నాతో పాటు ఖమ్మంను వదిలి పక్క చూపులు ఎప్పుడూ చూడలేదు. చేసే పనిపై నిబద్ధతతో ఉన్న. నాకు ఉన్నంత నిబద్దత, కమిట్మెంట్ వేరే వాళ్లకు ఉండదన్నారు. స్వతంత్రం వచ్చిన నాటి నుండి 76 సంవత్సరాలలో ఇప్పటి వరకు ఖమ్మంకు మంత్రి పదవి రాలేదు.. ఎవరు కల్పించలేదు. కేవలం కేసీఅర్ మాత్రమే ఖమ్మం కు మంత్రి పదవి కల్పించారని గుర్తు చేశారు. కేసీఅర్ ఒకే మాట అన్నారు.. నా కొడుకు రామ్ ఎంతో నాకు అజయ్ కూడా అంతే అని.. అంతటి నమ్మకం నాపై ఉంచారు. ఆ ధైర్యం తోనే కోరిన నిధులను ఇచ్చారని వెల్లడించారు. నేడు కేటిఆర్ ఖమ్మం వస్తున్నారు.. రూ. 1300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలపారు. మున్నేరు పై దుర్గంచెరువు లాంటి కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని, దీనికి తోడు మున్నేరుకు ఇరువైపుల రక్షణ గోడలు నిర్మించి మూడు చోట్ల చెక్ డ్యాం లు నిర్మించినున్నామని, తద్వారా మున్నేరు లో సంవత్సరం మొత్తం నీరు అందుబాటులో ఉంటాయి.. గ్రౌండ్ వాటర్ ఎప్పుడూ స్థిరంగా ఉంటాయన్నారు. మనం కట్టె టాక్స్ లు ఏ మూలకు సరిపోవు.. టాక్స్ ల రూపంలో ఖమ్మం కార్పొరేషన్ కు మనకు వచ్చేది సుమారుగా కేవలం రూ. 25 కోట్లు మాత్రమే.. కానీ వేల కోట్లతో అభివృద్ధి ఎలా జరిగింది అన్నది ఒక్కసారి ఆలోచించాలని ప్రజలను కోరారు. ఇదంతా కేసీఅర్, కేటిఆర్ సహకారంతోనే ఇన్ని వేల కోట్లు నిధులు తీసుకురాగలిగినం. హైద్రాబాద్ కు వెళ్తే ఖాళీగా అస్సలు ఉండేది లేదు.. తీసుకొచ్చిన నిధులకు సంబంధించి అధికారుల వెంట పడి నిధులు మంజూరు చేయించుకుని ఆయా పనులు ప్రారంభించి పూర్తి చేసేవరకు విశ్రమించేది లేదు. ఖమ్మంలో రోడ్లు, డ్రైన్లు, అన్ని సెంటర్ లలో కూడళ్లు, తడి, పొడి చెత్త సేకరణ, మురుగు నిల్వల తొలగింపు, పార్కులు, పబ్లిక్ టాయిలెట్స్, రోడ్ల విస్తరణ, ఓపెన్ జిమ్ లు, గోళ్లపాడు పై 10 పార్కులు, సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్, వెలుగు జిలుగుల ఖమ్మంను చూస్తున్నాం అంటే అది నిరంతరం శ్రమిస్తే తప్పితే ఇంత అభివృద్ధి జరిగి ఉండదు... తియ్యగా పుల్లగా మాటలు చెప్తే రావు.. నలుదిక్కుల అభివృద్ధిని పరిచయం చేసి చూపించినం. ఏ దిక్కుకు వెళ్ళినా కాల్వల నిర్మాణం, రోడ్ల నిర్మాణం, మంచినీళ్లు, విద్యుత్ ఇలా అనేక పనులు చేయడం ద్వారా విస్తరించినమన్నారు. వీటన్నిటికీ తోడు ప్రజల రక్షణ కోసం, సామాన్య పౌరుల భద్రత కోసం పోలీస్ వ్యవస్థను పటిష్ట పరచినం. అందుకు ఖమ్మంను పోలీస్ కమిషనరేట్ గా మార్చినం. తద్వారా పోలీస్ సిబ్బంది పెరిగారు.. పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు.

### దొంగ హామిలు..దొంగ మాటలు చెప్పడానికి వస్తున్నరు: మంత్రి

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొందరు వస్తారు.. దొంగ హామీలు, దొంగ మాటలు చెప్తారు.. అవేమీ నమ్మాల్సిన పని లేదు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, హ్యాట్రిక్ కొట్టేది మనమే.. కేసీఅర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం.. వేరే ఏ ప్రభుత్వం రాదు.. అందుకు ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ ప్రభుత్వం ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. కార్పొరేటర్




మోతారపు శ్రావణి సుధాకర్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిసిఎంఎస్ చైర్మన్ శేషగిరి రావు, %దీ=చా% టౌన్ పార్టీ



అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీపీఐ నాయకులు మిరియాల రంగయ్య, సీపీఎం నాయకులు దంతాల నర్సింహరావు, దాస్, జగత్ పాల్, సిరిపురపు సత్యనారాయణ, మధు, చారి తదితరులు ఉన్నారు.

### రూ.1.34కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఖమ్మం నగరంలోని 33, 34, 35వ డివిజన్ లలో రూ. 1.34 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఖమ్మం నగరం 35వ డివిజన్ మోతి నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 60లక్షలతో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం సుడా నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన వీడీఎఫ్ రోడ్స్ లను ప్రారంభించారు. 34వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 24 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ కు శంకుస్థాపన చేశారు. 33వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ప్రతి డివిజన్ లో ప్రజల అవసరాల మేరకు వెతికి వెతికి రోడ్లు, డ్రెయిన్లు, త్రాగునీరు ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. కేవలం అభివృద్ధి కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి డివిజన్ కు దాదాపు 13కోట్ల రూపాయలు ఇప్పటికే వెచ్చించి పనులు చేపట్టడం జరిగిందని, ఎస్డీఎఫ్ నిధులు రూ. 50 కోట్లతో సీసీ డ్రైన్లు నిర్మిస్తున్నామని చెప్పారు. అవసరం ఉన్న మేరకు మరిన్ని నిధులు వెచ్చించి ఇంకా అరకొర రోడ్లు, డ్రైన్ లు వేసేందుకు సిద్దంగా ఉన్నామని వివరించారు. ప్రజల కోసం ఇంత చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వంను ప్రజలు ఆదరించాలని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు రుద్రగాని శ్రీదేవి, తోట ఉమారాణి, పసుమర్తి రాంమోహన్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, ఆర్జేసీ కృష్ణ, రుద్రగాని ఉపేందర్, తోట వీరభద్రం, నున్నా మాధవ రావు, కన్నం ప్రసన్న కృష్ణ, బాలిని శ్రీనివాస్, బోజడ్ల రాం మోహన్, బండి నవీన్, కే.నాగరాజు, సంపత్, వెంకటేష్ పాషా తదితరులు ఉన్నారు.